# జిల్లాలో వైద్య సేవలు బలోపేతం చేద్దాం

- రోగులకు మందులు అందుబాటులో ఉండాలి
- పిహెచ్ సిల నుండి జిజి హెచ్ వరకు దృష్టి పెట్టాలి
- సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- కొత్త పి హెచ్ సి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహా

2




తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, సెప్టెంబర్ 07, 2025 | సంపుటి-1 సంచిక-268 పేజీలు- 11

The Largest Readers Local Digital Daily





# బిషప్ కోర్టులో కళాశాల వివాదం!

## చైర్మన్ పంపిన ఈ మెయిల్ లేఖపై స్పందిస్తారా?

పేద విద్యార్థులతో పాటు, నిరుపేదలకు వైద్య సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో క్రిస్టియన్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి ఏర్పాటుకు అంకురార్పణ చేసినప్పటికీ కొందరి స్వార్థం, అక్రమ ధనార్జనే ధ్యేయంతో అభాసుపాలు చేస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చి ఆఫ్ సౌత్ ఇండియా నేతృత్వంలో మెదక్ డయాసిస్ పరిధిలోని నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన సిఎంసి వైద్య కళాశాల ఆసుపత్రి సేవల మాట దేవుడెరుగు కళాశాల నిర్వహణపై ఏర్పడిన వివాదాలు చర్చనీయాంశంగా మారాయి. డయాసిస్ పరిధిలో మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో ఈ కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఉన్న కొందరు పెద్దల పనితీరు గతకొన్ని నెలలుగా డయాసిస్ పరువును రచ్చకీడ్చుతున్నారు. భారీ స్థాయిలో రూ.కోట్లతో ఏర్పాటు చేసిన కళాశాలను అభాసుపాలు చేస్తున్నారు. కేవలం కొందరి స్వార్థం వల్ల, అవినీతి, అక్రమార్జన వల్ల కళాశాల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంలో సిఎస్ఐ మాడరేటర్ బిషప్ రూబెన్ మార్క్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో భక్తుల్లో ఆందోళన పెరుగుతుంది. తాజాజా కళాశాల చైర్మన్‌గా ఉన్న షణ్ముక మహాలింగం బిషప్‌కు ఈ మెయిల్ ద్వారా విన్నవించడం జరిగింది. అయితే ఈ విషయంలో బిషప్ తో పాటు మెడికల్ బోర్డు సభ్యులు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే..

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

3

- బిషప్ రూబెన్ మార్క్ మౌనం వీడాల్సిన సమయం వచ్చిందా ?
- మెడికల్ బోర్డుపై ఆరోపణలపై చర్యలు తీసుకుంటారా ?
- కళాశాల నిర్వహణపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటారా ?
- క్రైస్తవ భక్తుల ప్రశ్నలకు సమాధానం లభిస్తుందా ?










2

## ఎల్లయ్య మృతి తీరనిలోటు

శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి హరీష్ రావు

## విద్యతోనే ఉన్నత శిఖరాలు

- సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు'
- టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య
- విద్యావంతుల తయారీలో టీచర్ల పాత్ర వెనలేనిది
- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి
- దేశాధినేతకైన,రాజ్యాధినేతకైన బడితోనే ప్రస్థానం మొదలైంది
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలోని 58మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

4



## ఆయిల్ ఫామ్ తోటల సాగును పెంచాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా

6

## నిమజ్జానానికి అన్ని ఏర్పాట్లు చేశాం

- భక్తులకు అసౌకర్యం కలగకూడదు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య
- మహబూబ్ సాగర్ చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

4



# జిల్లాలో వైద్య సేవలు బలోపేతం చేద్దాం..

- రోగులకు మందులు అందుబాటులో ఉండాలి
- పిహెచ్ సిల నుండి జిజి హెచ్ వరకు దృష్టి పెట్టాలి
- సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- కొత్త పి హెచ్ సి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహా

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ అధికారులతో జడ్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లాలో వైద్య, ఆరోగ్య సేవల బలోపేతం పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. వైద్య సేవల లలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు చేపట్టుతామని మంత్రి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లాలో వైద్య , ఆరోగ్య శాఖ అద్వర్యంలో ఉన్న అన్ని పి హెచ్ సి ల పనితీరు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండేలా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ముందస్తూ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సమర్థవంతంగా సేవలు అందిస్తున్న పి హెచ్ సి లను సి హెచ్ సి లుగా అప్‌గ్రేడ్ చేయటానికి ప్రతిపాదనలు తయారుచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కొత్త పి హెచ్ సి లను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు . జిల్లాలో వైద్య సేవల బలోపేతం పై అన్ని చర్యలు చేపట్టుతున్నామన్నారు. అన్ని ఆసుపత్రులలో సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్ ఆర్, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టుతున్నామన్నారు.



జిల్లాలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడం పై దృష్టి సారించాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు. అన్ని సబ్ సెంటర్ల నుండి జి జి హెచ్ స్థాయి వరకు అన్ని హాస్పిటల్స్ లలో రోగులకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉండాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా వైద్య శాఖాధికారిణి డా.నాగ నిర్మల, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జానాయ క్, సిపి ఓ బాలశౌరి, పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్లయ్య మృతి తీరనిలోటు

## శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి హరీష్ రావు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** ఎల్లయ్య మృతి కార్మిక వర్గాల కు తీరని లోటు అని మాజీ మంత్రి టి హరీష్ రావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్ చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ లోని ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ కార్మిక నాయకుడు, భేల్ యూనియన్ 9 సార్లు ఎన్నికల్లో విజయం సాధించి, జాతీయ, రాష్ట్ర పెద్ద నాయకులను సైతం పరాజయం చేసిన శక్తివంతమైన కార్మిక నాయకుడు జీ. ఎల్లయ్య గారి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, నివాళులర్పించారు ఆయన తో పాటు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, భేల్ యూనియన్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఎల్లయ్య తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర, కార్మికుల హక్కుల కోసం చేసిన నిరంతర పోరాటాలు అపూర్వమని పేర్కొన్నారు. ఒక సాధారణ కార్మికుడిగా ప్రారంభించి, భేల్ కార్మికులందరికీ బలమైన గొంతుకగా నిలిచారని అన్నారు. ఆయన జీవితం అనేక మందికి స్ఫూర్తి దాయకమని, కార్మిక లోకానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. ఎల్లయ్య మరణం కార్మిక లోకానికే కాకుండా, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటని హరీష్ రావు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# బిషప్ కోర్టులో కళాశాల వివాదం!

## చైర్మన్ పంపిన ఈ మెయిల్ లేఖపై స్పందిస్తారా?

- బిషప్ రూబెన్ మార్క్ మౌనం వీడాల్సిన సమయం వచ్చిందా ?
- మెడికల్ బోర్డుపై ఆరోపణలపై చర్యలు తీసుకుంటారా ?
- కళాశాల నిర్వహణపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటారా ?
- క్రైస్తవ భక్తుల ప్రశ్నలకు సమాధానం లభిస్తుందా ?


**పేద విద్యార్థులతో పాటు, నిరుపేదలకు వైద్య సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో క్రిస్టియన్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి ఏర్పాటుకు అంకురార్పణ చేసినప్పటికీ కొందరి స్వార్ధం, అక్రమ ధనార్జనే ధ్యేయంతో అభాసుపాలు చేస్తున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చి ఆఫ్ సౌత్ ఇండియా నేతృత్వంలో మెదక్ డయాసిస్ పరిధిలోని నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన సిఎంసి వైద్య కళాశాల ఆసుపత్రి సేవల మాట దేవుడెరుగు కళాశాల నిర్వహణపై ఏర్పడిన వివాదాలు చర్చనీయాంశంగా మారాయి. డయాసిస్ పరిధిలో మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో ఈ కళాశాల ఏర్పాటు చేసినప్పటికీ అందులో ఉన్న కొందరు పెద్దల పనితీరు గతకొన్ని నెలలుగా డయాసిస్ పరువును రచ్చకీడ్చుతున్నారు. భారీ స్థాయిలో రూ.కోట్లతో ఏర్పాటు చేసిన కళాశాలను అభాసుపాలు చేస్తున్నారు. కేవలం కొందరి స్వార్ధం వల్ల, అవినీతి, అక్రమార్జన వల్ల కళాశాల నిర్వహణ ప్రశ్నార్ధకంగా మారింది. ఈ విషయంలో సిఎస్ఐ మాడరేటర్ బిషప్ రూబెన్ మార్క్ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో భక్తుల్లో ఆందోళన పెరుగుతుంది. తాజాజా కళాశాల చైర్మన్‌గా ఉన్న షణ్ముక మహాలింగం బిషప్‌కు ఈ మెయిల్ ద్వారా విన్నవించడం జరిగింది. అయితే ఈ విషయంలో బిషప్ తో పాటు మెడికల్ బోర్డు సభ్యులు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే..**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్) మెదక్ డయాసిస్ పరిధిలోని నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఏర్పాటు చేసిన క్రిస్టియన్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్వహణ గందరగోళంగా మారింది. దశాబ్దం క్రితం కళాశాలను కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసినప్పటికీ సరియైన నిర్వహణ, సామాగ్రి తదితర అంశాలు సరిగా లేవని అందిన ఫిర్యాదు మేరకు మెడికల్ కౌన్సిల్ అనుమతిని రద్దు చేశారు. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను తప్పని పరిస్థితుల్లో ఇతర కళాశాలకు తరలించడం జరిగింది. తదనంతరం కళాశాల నిర్వహణ చేయడానికి చెన్నైకి చెందిన రిటైర్డ్ అధికారి షణ్ముక మహాలింగంకు అప్పగిస్తూ మెడికల్ బోర్డు తీర్మానం చేసి మెడికల్ బోర్డు కన్వీనర్ దయానందం, సభ్యుల సంతకాలతో లీజు ఎంవోయు చేశారు. అయితే ఈ అగ్రిమెంట్ రిజిష్టర్ కాకపోవడం, షణ్ముక మహాలింగం ఇచ్చిన ఐదు కోట్ల రూపాయలు విడుదల కాకపోవడంతో వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలోనే కళాశాలలో గౌరవ డైరెక్టర్‌గా అజ్జ శ్రీనివాస్ అనే డాక్టర్‌ను నియమించడంతో అసలు సమస్య ఉత్పన్నమైంది. చైర్మన్‌కు తెలియకుండా డాక్టర్ అజ్జ శ్రీనివాస్ సిబ్బందిని, డాక్టర్లను నియామకం చేశారని, ఇందుకు మెడికల్ బోర్డు సహకారం అందించారని చైర్మన్ షణ్ముక మహాలింగం ఆరోపించారు. అంతేగాకుండా కళాశాల పునరుద్దరణ, సామాగ్రి కొనుగోలులో గోల్‌మాల్ జరిగిందని కూడా ఆరోపించారు. ఈ విషయంలో పెద్ద వివాదం చెలరేగడంతో అజ్జ శ్రీనివాస్ సైతం ప్రెస్‌మీట్ పెట్టి చైర్మన్‌పై ఆరోపణలు చేశారు. ఇదే సమయంలో చైర్మన్‌ను కళాశాలకు రానీయకుండా చేయడంలో మెడికల్ బోర్డు పెద్దల హస్తం ఉందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. దీంతో ఇరువురు ఒకరిపై ఒకరు పోలీసు కేసులు కూడా పెట్టుకునే దాకా వచ్చింది.

### మెడికల్ బోర్డు విభిన్న ధోరణి..

డిచ్‌పల్లి క్రిస్టియన్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్వహణ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారి తీవ్రస్థాయిలో అవినీతి, ఆరోపణలు వెల్లువెత్తడంతో క్రైస్తవ భక్తులతో పాటు మెదక్ డయాసిస్‌నే కుదిపేస్తోంది. కళాశాలలో చైర్మన్ షణ్ముక మహాలింగం, డైరెక్టర్ అజ్జ శ్రీనివాస్ ల మధ్య పొడచూసిన విబేధాలు ఒక ఎత్తయితే ఈ వ్యవహారంలో మెడికల్ బోర్డు పెద్దలు తలదూర్చడం మరో ఎత్తు. ఏకంగా బోర్డు కన్వీనర్ దయానంద్‌పై ఆరోపణలు వ్యక్తమయ్యాయి. షణ్ముక మహాలింగంకు లీజు ఎంవోయు విషయంలో కన్వీనర్ దయానంద్ కీలకపాత్ర పోషించారు. తదనంతరం అజ్జ శ్రీనివాస్‌కు నిర్వహణ అప్పగించడంలోనూ బోర్డు సభ్యులే కీలకంగా మారడంతో సమస్య కొలిక్కిరాకుండా పోతుందనే ప్రచారం సాగుతోంది. లీజు ఎంవోయు రిజిష్టర్ చేస్తేనే చైర్మన్ షణ్ముక మహాలింగం ఇచ్చిన రూ.5 కోట్ల చెల్లుబాటు అవుతుందని ఎంవోయులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఎంవోయును ఎందుకు రిజిష్టర్ చేయడంలేదో బోర్డు సభ్యులే తేల్చి చెప్పాలని చైర్మన్ షణ్ముక మహాలింగం ప్రశ్నిస్తున్నారు. మరోవైపు షణ్ముక మహాలింగం ఒంటెద్దు పోకడలకు వెళ్తున్నారని, సిబ్బందికి జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని అజ్జ శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు. అయితే ఇక్కడ మరో ట్విస్టు కూడా నెలకొంది. చైర్మన్ షణ్ముక మహాలింగంకు చేసిన ఎంవోయు రద్దు చేసినట్లుగానీ, అజ్జ శ్రీనివాస్‌కే బాధ్యతలు అప్పగించినట్లు గానీ, కళాశాలకు చైర్మన్ రావద్దని గానీ మెడికల్ బోర్డు సభ్యులు వెల్లడించడం లేదు. ఇద్దరి మధ్య వివాదం చెలరేగినా ఎలాంటి ప్రకటన చేయకుండా మౌనం వహిస్తున్నారు. ఈ విషయంలో సిరి దినపత్రిక పలుమార్లు బోర్డు కన్వీనర్ దయానందంను ప్రశ్నించగా అంతా పెద్దలు చూసుకుంటారని సమాధానం దాటవేస్తున్నారు.


Unethical and wrong doings of some CSIMTA members in destroying the sincere efforts of ... at Dichpally by IMSR as per signed MoU in Oct, 24 and Feb, 25




CHURCH OF SOUTH INDIA TRUST ASSOCIATION
DIOCESE OF MEDAK


MEDICAL COUNCIL OF INDIA
EXECUTIVE COMMITTEE

### బిషప్ పరిష్కారం చూపేనా ?

డిచ్‌పల్లి కళాశాల వివాదాస్పదంగా మారడంతో మెదక్ డయాసిస్ పరువు బజారున పడుతున్న విషయం తెలిసిందే. అవినీతి ఆరోపణలు ఒకరిపై ఒకరు చేసుకుంటూ సమస్యను బజారున పడేయడంతో మెడికల్ బోర్డు సభ్యులకే కాకుండా మొత్తం డయాసిస్‌కు తలనొప్పిగా మారింది. తాజాగా కళాశాల చైర్మన్ షణ్ముక మహాలింగం సిఎస్ఐ మాడరేటర్, బిషప్ రూబెన్ మార్క్‌కు ఈ మెయిల్ ద్వారా లేఖ అందించడంతో ప్రస్తుతం బిషప్ నిర్ణయం ఎలావుంటుందోనని ఎదురుచూస్తున్నారు. డిచ్‌పల్లి కళాశాల వివాదంపై బిషప్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతేగాకుండా ఈ వివాదంపై కనీసం స్పందించలేదు. చైర్మన్ లేఖ రాయడంతో సమస్యకు పరిష్కారం లభిస్తుందనే భావనతో అందరు ఎదురుచూస్తున్నారు. అలాగే డయాసిస్ పరిధిలో జరుగుతున్న తతంగంతో పాటు అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎలాంటి చర్యలకు పూనుకుంటారోనని క్రైస్తవ భక్తులు ఎదురుచూస్తున్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలు



- సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు'
- టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య
- విద్యావంతుల తయారీలో టీచర్ల పాత్ర ఎనలేనిది
- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి
- దేశాధినేతకైన,రాజ్యాధినేతకైన బడితోనే ప్రస్థానం మొదలైంది
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలోని 58మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



**మెదక్, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడే అని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో టీచర్ల కృషి ఎంతో ఉంటుందని టీచర్స్ఎమ్మెల్సీ మల్క కొమరయ్య,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కొనియాడారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి టీచర్స్ డే వేడుకలను లాంఛనంగా ప్రారంభించి,విద్య నేర్పే గురువులకు ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి'ఉపాధ్యాయుడు'అని కొనియాడారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని,విద్యార్థులు ఏ రంగాన్ని అయితే ఎంచుకుంటారో ఆదిశగా ప్రోత్సాహించాలని వరించారు. విద్యార్థులకు మంచి నాలెడ్జ్ ఇచ్చి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.టీచర్లు ఏంతో గొప్ప వాళ్ళని, గురువులేనిదే ఎవరూ లేరన్నారు.ఒకప్పుడు భయంతో చదువునేర్చుకునే వాళ్ళమని,నేడు టెక్నాలజీతో విద్య నేర్చుకుంటున్నారన్నారు. జాతీయ విద్యా విధానంతో విద్య బోదించాలని అయన కోరారు. విద్యలో రాణించినప్పుడే అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామన్నారు. గురువులతోనే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందని వివరించారు.పదో తరగతి తర్వాత విద్యార్థులు వారు ఎంచుకున్న కోర్సుల వైపు ముందుకు సాగాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూనే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో కార్పొరేట్ తరహాలో పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు.చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు.రాష్ట్ర అధినేతకైనా దేశాధినేతకైన బడిలోంచే తమ ప్రస్థానం మొదలవుతోందన్నారు. విద్యారంగానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన కృషిని స్మరించుకోవాలన్నారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం అనే నానుడితో విద్యారంగం నుండి వచ్చి అత్యున్నతమైన స్థాయి పదవులు చేపట్టిన వ్యక్తిగా సర్వేపల్లి రాధా కృష్ణన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన(58 )మంది టీచర్లను శాలువా,ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లావిద్యాశాఖ అధికారి రాధా కిషన్,జిల్లా సైన్స్అధికారి రాజిరెడ్డి,ఏఎంఓ సుదర్శన్ మూర్తి,సర్వశిక్ష అభియాన్ అధికారులు జ్యోతి, ఈశ్వరి,నవీన్,రాజు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశాం

- భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య
- సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఉండేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శనివారం సాయంత్రం సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాటులను కలెక్టర్, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు తాగునీటి వసతి తో పాటు మహబూబ్ సాగర్ చెరువు కట్టపై విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు అవసరమైన భద్రత ఏర్పాటు వినాయక నిమజ్జనం స్థలంలో అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడం, పడవలు, గజ ఈతగాళ్లు ను అందుబాటులో ఉంచడం, లాంటి కార్యక్రమాలను చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అగ్నిమాపక శాఖ మత్స శాఖ, పోలీస్, రెవిన్యూ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో వినాయక నిమజ్జనానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిమజ్జోత్సవం సందర్భంగా మెహబూబ్ సాగర్ చెరువు కట్టపై తాత్కాలికంగా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు పర్యవేక్షణ లో వినాయక నిమజ్జనాలు జరిగేలా చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఐదవ రోజు నుండి ఏర్పాట్లు చేయడం జరిగింది. మండల కేంద్రాల్లో వున్న చెరువులు వద్ద, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులవద్ద భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు కట్టపై తిరుగుతూ వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా



జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం



## మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక కృషి

- సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులపై మంత్రి సమీక్ష
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్)** :రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య, వైద్య సంస్థల్లో మౌలిక వసతులు మెరుగు కోసం ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. శనివారం, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లాలోని కేజీబీవీ మోడల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన మౌలిక వసతులు కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థుల హాస్టల్ నిర్వారణకు అవసరమైన సదుపాయాల కల్పన బెడ్స్, కిచెన్ సామాగ్రి, టేబుల్స్, ప్లేట్స్, పుస్తకాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, స్పోర్ట్స్ కిట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పనపై సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీ పాఠశాలలు మోడల్ పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగంలోని అన్ని పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంతగానో ప్రాధాన్యమిస్తుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో కావాల్సిన వసతులు పై సమగ్ర నివేదిక రూపొందించాలని, వాటి ప్రాధాన్యాన్ని అనుసరించి సిఎస్ఆర్ నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో ఆయా పరిశ్రమలు చేపట్టిన పనులను ఆయా శాఖల అధికారులు నిరంతరం తనిఖీ చేసి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ కు దీటుగా అభివృద్ధి చెందుతాయన్నారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్ కిచెన్స్ సామాగ్రి స్పోర్ట్స్ కిట్ లు, సి ఎస్ ఆర్ నిధులతో అందుబాటులో ఉంచారు అన్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జానాయక్,సిపి ఓ బాలశౌరి , పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

---

# ఆయిల్ ఫామ్ తోటల సాగును పెంచాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా

**శివంపేట్ సెప్టెంబర్ 6 (సిరి న్యూస్)**

శివంపేట మండలం చిన్న గొట్టుముక్కల గ్రామంలో . నరసింహారావు రైతు పొలంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సమృద్ధిగా చేపట్టాలని, ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం లభిస్తుందని రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా తెలిపారు.శనివారం శివంపేట మండలం చిన్నగొట్టిముక్కల గ్రామంలో నరసింహారావు పొలంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ , జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , రెవెన్యూ డివిజన్ అధికారి మైపాల్ రెడ్డి ,శివంపేట్ వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు రాష్ట్ర ఉద్యానవన సంచాలకులు యాస్మిన్ భాషా పాల్గొని మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి రాష్ట్ర ఉద్యాన సంచాలకులు మాట్లాడుతూ, రైతులందరూ డిమాండ్ ఉన్న పంటలపై మొగ్గు చూపాలని, అందులో ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉందని. ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూలంగా వుందని (ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి దృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును అని తెలిపారు. రైతులకు పంట దిగుబడితో అధిక లాభాలను చేకూర్చే ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు పై సందేహాలను నివృత్తి పరిచేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుతో రాణిస్తున్న రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడును . ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చును అని అన్నారు. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 19,108/- ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 1,50,000/-ఆదాయం వచ్చును. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,20,000/-పొందవచ్చు అని తెలిపారు. రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 కిలోమీటర్ లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబంధనల ప్రకారం 14 రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, వరికిప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని దొంగల, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని . మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 2008 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, అందులోనుండి 388 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెట్టడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ పెట్టిన 5 సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు. అని వివరించారు.



# ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలి

- తొగరపల్లి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన కలెక్టర్
- పీఎం శ్రీ స్పోర్ట్స్ మెటీరియల్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలి
- పరీక్షలకు ముందే అన్నిఅంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలి
- 10వ తరగతి పరీక్షల్లో శాతం ఫలితాలు సాధించాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్)** :పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శనివారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు- వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పా



టుచేసిన ఆర్వో ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు , దుప్పట్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సబ్ స్టేషన్‌కు స్థలం కేటాయింపు

- భారీ వర్షాలకు విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు లేకుండా పునరుద్ధరణ
- రెండు మూడు రోజుల్లో ఇబ్బందులు ఉన్న అగ్రికల్చర్ కరెంట్ సరఫరా
- మెదక్ పిల్లికొట్టాల్ సబ్‌స్టేషన్‌కు దుర్గా కాలనీ ఆవరణలో స్థలం కేటాయింపు
- వర్షాలు, వరదల్లో అధికారులు, సిబ్బంది సేవలు అభినందనీయం
- టీజీఎస్‌సీపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి

**మెదక్, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్)** :: మెదక్ జిల్లా వ్యాప్తంగా గత నెలలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాల కారణంగా విద్యుత్తు సరఫరాలో అధికారులు,సిబ్బంది నిరంతరం శ్రమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పునరుద్ధరుణ చర్యలు చేపట్టారని ఈ విషయంలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించడం అభినందనీయమని పదకొండు ఉమ్మడి జిల్లాలకు చెందిన టీజీఎస్‌సీపీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్తు శాఖ జిల్లా ఎస్ఈ నారాయణ నాయక్,అధికారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మాట్లాడుతూ.జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 26వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో జిల్లా పరిధిలో మొత్తం115 గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోగా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఇరవై నాలుగు గంటల్లోపే110 గ్రామాలకు విద్యుత్తును పునరుద్ధరించారని తెలిపారు. ఈ విషయంలో ఎస్ఈ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు తమ బాధ్యతలను నిర్వర్తించారని కొనియాడారు.అలాగే ఇరవై నాలుగు గంటల్లోనే 259 స్తంభాలు,14 విద్యుత్తు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చడంతో పాటు11 కిలోమీటర్ల మేర లైన్లు వేసినట్లు చీఫ్ ఇంజనీర్ బాలస్వామి వివరించారు.ఈ భారీ వర్షాలు, వరదల వల్ల వ్యవసాయ సరఫరాలో కొంత ఇబ్బందులు తలెత్తాయని వాటిని సైతం వెంటనే సరి చేశామని అలాగే ప్రస్తుతం వ్యవసాయానికి సంబంధించి మరికొన్ని చోట్ల విద్యుత్తు పునరుద్ధరణ జరగాల్సి ఉందని వీటిని సైతం రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా ఇప్పటికే అధికారులు,కాంట్రాక్టర్లకు సూచించమన్నారు.దీనికి గాను ప్రత్యేకంగా డీఈ స్థాయి అధికారులతో టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ శాఖ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ సూచనలు, సలహాలు పాటిస్తూనే ఎప్పటికప్పుడు చేపట్టిన పనులను వారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. మెదక్ పట్టణంలో నీట మునిగిన పిల్లికొట్టాల్ సబ్‌స్టేషన్‌కు ప్రస్తుతం తాత్కాలికంగా రాజ్‌పల్లి సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరా జరుగుతోందని దీనికి సంబంధించి పిల్లికొట్టాల్ సబ్‌స్టేషన్‌ను మార్చాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలతో ప్రభుత్వ పర్యవేక్షణలో మార్చడం జరుగుతుందన్నారు.దీనికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పట్టణంలోని దుర్గాకాలనీ సమీపంలో సుమారు ఎకరా స్థలాన్ని కేటాయించారని అందుకు



సంబంధించి అలాట్‌మెంట్ రాగానే పనులు ప్రారం భించి పూర్తి చేయడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో ఇప్పటికీ ఎక్కడైనా వ్యవసాయ విద్యుత్తుకు సంబంధించి ఇబ్బం దులు ఉంటే వాటిని సరి చేయడానికి ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు వారి పర్యవేక్షణలో రెండు మూడు



రోజుల్లో పూర్తి స్థాయిలో విద్యుత్తు పునరుద్ధరణ జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో పొలాలు, బోరుబావుల వద్దకు వెళ్ళలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కొంత ఆలస్యం జరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని మూడు ప్రత్యేక బృందాలతో విద్యుత్తు పునరుద్ధరణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించామని తెలిపారు. అలాగే హవేళీ ఘనపూర్ మండలానికి టెక్నికల్ డీఈ శ్రీనివాస్ విజయ్,మెదక్‌కు డీపీఈ శ్రీనివాస్ రెడ్డి, పాపన్నపేట మండలానికి మెదక్ డీఈ చాంద్‌బాషాల ఆధ్వర్యంలో ఆయా టీమ్‌లు పని చేస్తాయని రెండు మూడు రోజుల్లో యధావిధిగా అగ్రికల్చర్ కరెంట్ సైతం సరఫరా చేయడం జరుగుతుందని చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో ఇలాంటి బీభత్సాలను సైతం ఎదుర్కొనేందుకు పట్టణంలోని హల్దీవాగు,పసుపులేరు, గంగమ్మ ఆలయం వాగు, మంజీరా వాగులతో పాటు ఎనిమిది ప్రాంతాల్లో 25 ప్రత్యేక టవర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 6.09 మిలియన్ యూనిట్లు (ఆరు లక్షల యూనిట్ల) విద్యుత్తు వినియోగమవుతందని అందుకు సరిపోను అందచేస్తున్నామన్నారు. జిల్లాలో కొత్త సబ్ స్టేషన్ లు మీర్జాపల్లి, చల్మేడలో సబ్‌స్టేషన్‌లు పూర్తయ్యాయని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు.భారీ వర్షాలు,వరదల వల్ల 39 ఫీడర్లలో 9 దెబ్బతినగా అందులో 7 సరి చేయగా... మరో రెండు ఫీడర్లు కాలువల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల పునరుద్ధరించలేకపోయినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు.ఈ సమయంలో మెదక్ సర్కిల్ 460 డీటీఆర్‌లు ప్రభావితమవగా 16 పూర్తిగా కొట్టుకుపోయాయని 1,344 స్తంభాలు దెబ్బతిన్నాయని సుమారు రూ.13.5 కోట్లు నష్టం జరిగినట్లు చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. జిల్లాలో విద్యుత్తు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే 87124-73356 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచిం చారు. ఈ సమావేశంలో మెదక్ ఎస్ఈ నారాయణ నాయక్, మెదక్, తూప్రాన్ డీఈలు చాంద్‌బాషా, గరుత్మంత రాజు,టెక్నికల్ డీఈ శ్రీనివాస్,విజయ్,ఏడీఈ మోహన్ బాబు,ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**చేగుంట సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** చేగుంట మండలం చందాయిపేట లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్ చారికి గురుపూజోత్సవ దినోత్సవం సందర్భంగా సన్మానం చేసిన స్థానిక తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్య రాజ్ . అనంతరం పాఠశాల ఉన్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, సన్మానం చేశారు ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ... మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం.మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము అని, ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందని ఇంకా భవిష్యత్తులో మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.. ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, ఉపాధ్యాయులు విట్టల్ రెడ్డి. నర్సింలు. అజిత. సిద్ధరాములు.శంకర్. వీణ. సలీం. రాములు. గిరిధర్. దామోదర్. సౌజన్య. యాదగిరి. శ్రీనివాస్. బంగారయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం



**వెల్దుర్తి సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బండపోసానిపల్లిలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఆర్ లింగం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా సెప్టెంబర్ 5న ఎంపిక య్యారు. కాగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ పురస్కారాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ,ఎమ్మెల్సీ శ్రీ మల్క కొమరయ్య మరియు ఎమ్మెల్సీ శ్రీ అంజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఎంపికైన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి సీతారాం అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శివంపేట్ సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సంబంధిత లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొత్తం ఎన్ని ఉన్నాయని, అవి ఏ ఏ దశలో ఉన్నాయో అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇండ్లు ఎన్ని ఉన్నాయని అధికారులను అడగడం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు గాను సంబంధిత పంచాయతీ సెక్రటరీలు ఆలస్యం చేయకుండా వెంట వెంటనే ఫోటో తీసి అప్లోడ్ చేస్తే లబ్ధిదారుల అకౌంట్ లలో వెంటనే డబ్బులు జమ అవుతాయ అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ తహసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన కట్టడ బురుజును పరిశీలించిన తూప్రాన్ డీఎస్పీ



**చేగుంట సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేటలో దశాబ్దాల క్రితం నిర్మించిన బురుజు ను, తూప్రాన్ డిఎస్పి ఎన్,నరేందర్ గౌడ్, చేగుంట ఏస్ ఐ చైతన్య కుమార్ కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ,వందల ఏళ్ల క్రితం సంస్థానాధీశుల చేతిలో వెలుగొందిన కట్టడాలు, ప్రస్తుతం గ్రామాలలో,ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.బురుజు గ్రామం నడిబొడ్డున ఉండటంతో ఇక్కడ పలు సినిమాలను, షార్ట్ ఫిల్మ్, చిత్రీకరించారు కాబ్బటి రాష్టం లో గ్రామ పెరు చిరస్థాయిలో నిలుస్తుందని, అంతేకాకుండా బురుజు లోపల ఇల్లు కూడా ఉండటం విశేషం అని అన్నారు, అనంతరం గ్రామంలో ఉన్న శ్రీ దుర్గ మాత అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, ఏఎస్సై, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, నాగేష్ గుప్తా, జానీ, శివరాజయ్య, పరశురాములు, అవుబోతు నాగరాజు, మల్లేష్, లాలు, యూసఫ్, ఆక్బార్, రామగౌడ్,బలేష్, సూరం రవీందర్, శ్రీనివాస్, రాజయ్యా, జోగు రమేష్ తదితరులు పాల్గున్నారు.

## అభ్యంతరాల కోసం డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్



**మనోహరాబాద్, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** ఓటర్ లిస్ట్ లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయడం కోసం నోటీసు బోర్డులో డ్రాప్ ఓటర్ లిస్టు సిద్ధంగా ఉంచామని ఎంపీడీవో రవీందర్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలానికి చెందిన ఓటర్ లిస్టు ను ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికలపై నోటీసు బోర్డులో ఏర్పాటు చేశారు. ఈ ఓటర్ లిస్టులో ఓటర్లు తమ అభ్యంతరాలు ఉంటే సోమవారం సాయంత్రంలోగా తమ కార్యాలయంలో లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. అలాగే మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాలకు గాను 37 పోలింగ్ కేంద్రాల వివరాలను నోటీసు బోర్డులో సిద్ధంగా ఉంచామని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్



**మెదక్ సెప్టెంబర్ 6 (సిరిన్యూస్) :** వాతావరణంలో మార్పులు భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ అన్నారు. గురువారం హవేలిఘనపూర్ మండలం సర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై సిబ్బందితో ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చిన రోగులను పలకరించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ల్యాబ్,ఫార్మసీ,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.వైద్య సేవలపై నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని,ఎట్టి పరిస్థితుల్లో రోగులకు అసౌకర్యం కలిగించొద్దని సిబ్బందిని ఆదేశించారు.సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలన్నారు. వరద ముంపు గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.వీరి వెంట ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్.నవ్య,టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్.హరిప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్.వినయ్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి పురస్కారాలు బాధ్యతలు పెంచాయి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** జిల్లా అధికారులు తమను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి పురస్కారాలు, సన్మానాలు చేయడంతో తమకు మరింత బాధ్యతను పెంచాయని ఉత్తమ ఉపాధ్యాయులు ఉమాదేవి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కాళ్ళకల్ ఉన్నత పాఠశాల కు చెందిన ఉపాధ్యాయులు ఉమాదేవి, నాగిరెడ్డి, పరికిబండ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ల ను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా అధికారులు ఎంపిక చేశారు. వీరికి శనివారం మెదక్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డీఈవో రాధా కిషన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో పాటు సన్మానాలు నిర్వహించారు. తాము విధులు నిర్వర్తిస్తున్న పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించి భవిష్యత్తులో ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఈ పురస్కారాలు బాధ్యతలు పెంచాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూమి రక్షణలో రెయిన్‌బో మెడోస్ కాలనీవాసులు



- సంఘీభావం తెలిపిన అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు

**అమీన్ పూర్, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ కిష్టారెడ్డిపేట గ్రామ పరిధి రెయిన్బో కాలనీలో ఉన్న 208, 210 సర్వే నంబర్ లోని 1.06 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారులు అక్రమ పద్ధతిలో స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు, కొందరు వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సర్వే నెంబర్ 201 లో 10 గుంటల భూమి కొనుగోలు చేశామని చెప్పి, పక్కనగల 208, 210 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిలో బోర్ వేయడానికి ప్రయత్నించగ గమనించిన రెయిన్బో కాలనీ వాసులు అట్టి బోరును అడ్డుకొని స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి బోరు మోటర్ ని ఆపి వెనక్కి పంపించారు, వారికి సంఘీభావంగ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు కాలనీవాసులతో వెళ్లి స్థానిక తహసిల్దార్ కు అట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం అందజేశారు, స్పందించిన తహసిల్దార్ వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కబ్జా చేయాలని ప్రయత్నించిన ఇంతటివారైన ఉపేక్షించేది లేదని, అట్టి ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఇనిస్పెక్టర్ శ్రీమాన్, సర్వేయార్ సిద్ధులు కు ఆదేశించారు, ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారి పైన క్రిమినల్ కేసులు కూడ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజుతో పాటు కాలనీ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వేణు, జనరల్ సెక్రెటరీ శ్రీధర్, విశ్వనాథం, కృష్ణ, అనిల్, కాశీనాథం, మండల బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గణపతి హోమం



**మనోహరాబాద్, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** మండలంలోని కాళ్లకల్ గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకుడు, తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ నత్తి లావణ్య దంపతుల ఆధ్వర్యంలో శనివారం భక్తిశ్రద్ధలతో గణపతి హోమం నిర్వహించారు. గ్రామంలోని క్రేజీ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపం వద్ద నత్తి మల్లేష్ దంపతులు అశేష భక్తుల మధ్య గణపతి హోమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ హోమం పూజా కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సత్తయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన శివంపేట్ మండల నాయకులు



**శివంపేట్ సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** శివ్వంపేట స్థానిక సంస్థల ఎన్నికలు ఏ సమయంలో వచ్చిన ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు పిలుపునిచ్చారు. శనివారం మండలానికి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, శ్రేణులు కొంతమంది హరీష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికలు, క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం తీసుకోవలసిన అంశాలపై కూలంకషంగా విషయంపై చర్చించారు. అంతకుముందు మండల పార్టీ రాజా రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ సర్పంచ్ చెన్నా నాయక్, గొర్రె వెంకట్ రెడ్డి లు స్థానిక శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిలతో కలిసి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కు ఆయన ఫోటోతో కూడిన జ్ఞాపికను అందజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

- ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఫిజికల్ సైన్స్ బోధకుడు మనిష్ రెడ్డి
- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ లు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిన్న మెదక్ జిల్లా కలెక్టరేట్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో చిన్నశంకరంపేట్ మండల్ జడ్పిహెచ్ఎస్ సూరారం పాఠశాల నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ ( ఫిజికల్ సైన్స్) ఉపాధ్యాయుడు జి. మనీష్ రెడ్డి ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ శ్రీ నగేష్ మరియు జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సమక్షంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు అంజి రెడ్డి మల్కా కొమరయ్య అలాగే వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని

**పెద్దశంకరంపేట సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని నరసింహ చారి.చిలపల్లి మాజీ ఎంపిటిసి దామో దర్.. పెద్ద శంకరంపేట మాజీ వార్డు సభ్యులు హరికిషన్ తో పాటు కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి దాదాపు 200 మందికి పైగా కార్యకర్తలు మహిళలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేస్తుందని విమర్శించారు.. రైతులకు సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో పాటు వ్యవసాయానికి కరెంటు కోతలు విధిస్తూ అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. బిఆర్ఎస్ తోనే పెద్ద శంకరంపేట మండలం అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను సైతం అన్ని రకాలుగా మోసం చేస్తుందన్నారు.. ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే అబద్ధాలు చెబుతున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక రకాలుగా మోసం చేస్తుందని పేర్కొన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అందరిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్. నాయకులు బి దత్తు.. సురేష్ గౌడ్ మాణిక్ రెడ్డి నీల కంటి విట్టల్ రవీందర్ విట్టల్ గౌడ్.. సుభాష్ చంద్రశేఖర్ శంకర్ గౌడ్ అశోక్ శంకరయ్య ప్రకాష్ యాదుల్ దుర్గయ్య ఆయా గ్రామాల నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడికి గణనాధులు

- కొల్చారం మండల వ్యాప్తంగా ఘనంగా శోభాయాత్ర



**కొల్చారం, (సిరిన్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో వినాయక నవరాత్రులు ముగియడంతో శనివారం నాడు ఆయా గ్రామాలకు చెందిన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గణనాధులకు ప్రత్యేక పూజలను నిర్వహించి వినాయక ఉత్సవ విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు నిర్వహించారు మండల కేంద్రమైన కొల్చారంలో చత్రపతి శివాజీ యువ వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఊరేగింపు అందరిని అలరించింది మహిళలు పెద్ద ఎత్తున వినాయక ఊరేగింపులో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు డాన్సులు చేశారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు క్రాంతి గౌడ్ యశ్వంత్ నాగరాజు అనిల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా గ్రామ నాయకులు జూలకంటి నాగేందర్ పలాట శివకుమార్ గౌడ్ వనమాల శ్రీధర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు..

# హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



- దర్శించుకున్న భక్తులు
ఆలయాల వద్ద అన్నదానం

**కౌడిపల్లి సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దుల్పెట్( ఎన్ఆర్ఐ లండన్ ) భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద పట్లోరీ బాలకిషన్ రావు,తిరుపతి రావు, కుటుంబ సభ్యులు (ఎన్నారై అమెరికా) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు కలిసి అందరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆదర్శప్రాయులు మహ్మద్ ప్రవక్త




**మెదక్ సెప్టెంబర్ 6 (సిరిన్యూస్) :** మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం అనుసరానియమని పేద ప్రజలకోసం జీవితాన్ని త్యాగం చేసారని మీలాద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఫజిల్, డాక్టర్ సుఫి సుజాయత్ అలీ అన్నారు.శుక్రవారం ప్రవక్త 1500వ జయంతిని పురస్కరించుకొని మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా పరిధిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ముస్లింలు దాదాపు 300మంది రోగులకు వారి సంరక్షకులకు పండ్లు మరియు బ్రెడ్,పంపిన చేసి 500మందికి భోజనాలు అందించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. దేవునిచే పంపబడిన చివరి ప్రవక్తగా మహమ్మద్ ప్రవక్తను భావిస్తారని,ఇస్లామిక్ విశ్వాసం ప్రకారం,ఆదమ్ ప్రవక్తతో ప్రారంభమైన అనేక ప్రవక్తల క్రమంలో మహమ్మద్ చివరి వారని అన్నారు. ఆయనతో దైవిక సందేశాల పరంపర ముగిసిందని విశ్వసిస్తారన్నారు.ప్రవక్త చూపిన ప్రేమ, కరుణ, దయాగుణం,మాన వత్వం అనుసరానియమన్నారు. ఈ కార్యక్రమంలోమిలాద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఫజిల్,డాక్టర్ సుఫి సుజాయత్ అలీ,ఎంఏ అతిక్,ఇష్రాత్ అలీ,నసీర్,జోహారి,గఫార్ ముజీబ్,ఆసిఫ్,అతిక్ తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్ధిబుద్ధి విఘ్నేశ్వర కల్యాణం



- ప్రత్యేక పూజలో పాల్గొన్న చేగుంట తహసీల్దార్
- మహిళలతో సామూహిక కుంకుమార్చన



**చేగుంట సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, వర్తక వాణిజ్య సంఘం, ఆధ్వర్యంలో వాసుదేవ శర్మ బృందం చే సిద్ది బుద్ధి సమేత విఘ్నేశ్వర కళ్యాణం ఘనంగా నిర్వహించారు,అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కమిటీ సభ్యులు తాసిల్దార్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్,ఆర్ ఐ లు జై భారత్ రెడ్డి, సంతోష్, సర్వేయర్ రవీందర్ రెడ్డి, శ్రీనివాస్,వైశ్య సంఘం అధ్యక్షులు తుడుపునూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి అయిత రఘురాములు, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, కమిటీ సభ్యులు టి హన్మయ్య, నాగరాజు, రాజేశ్వర్, బాలేశం, రాఘువ, శ్రీనివాస్, వెంకటేశం, రాములు, శంకర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చివేత



**కొల్చారం సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** జోగిపేట సంగారెడ్డి వైపు వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతూ ఉంటాయి. ఈ రహదారికి అతి సమీపంలో సంగాయిపేట గ్రామం పెట్రోల్ పంపు సమీపంలో ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోవడంతో సంగాయిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు సంఘన్నగారి మధు గౌడ్ శుక్రవారం మిల్లర్ సహాయంతో సీసీ వేయించి పూడిపించారు. ఈ కార్యక్రమంలో దర్జీ రాజు. శంకర్ గౌడ్. ఆగం గౌడ్. శ్రీనివాస్. నవాజ్ రెడ్డి, నర్సింలు, సంబు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ జాబితా విడుదల



**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితాను అధికారులు ప్రకటించారు. 01జెడ్పిటిసి స్థానం, 12ఎంపీటీసీ స్థానాలు, 65 పోలింగ్ స్టేషన్లో మొత్తం 31,565 ఓటర్లు ఉన్నారు. వీటికి సంబంధించినటువంటి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 6వ తేది నుండి 8వ తేది వరకు అభ్యంతరాలు స్వీకరించబడతాయని ఎంపీడీవో దామోదర్ తెలిపారు.

# 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజియన్ 18 అధ్యక్షులు కొంక రాజేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్ కల్పగూర్ లో శనివారం గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెమంటో, శాలువా నగదు పురస్కారంతో సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఇంపాక్ట్ ద్వారా సన్మానించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దాని వల్ల వచ్చే పర్యావసనం తీవ్రంగా ఉంటుందని దీన్ని చిన్నతనంలోనే తెలుసుకుంటే జీవితం సాఫీగా సాగుతుందని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో రీజియన్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్, సర్వీస్ కోఆర్డినేటర్ దేవల్ల రమేష్, ఐసిఐ ట్రైనర్స్ ఎం అనిల్ రెడ్డి, జి.సంగమేశ్వర్, స్థానిక హై స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయులు పిఆర్ కె రెడ్డి తోబాటు టీచింగ్ నాన్స్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** బడి అనే నారుమడిలో, విద్య అనే విత్తనం వేసి, అక్షరమనే నీరుపోసి, చెడు అనే కలుపు తీసి, మంచి నీతి అనే పదాన్ని సమాజానికి అందించే వారే ఉపాధ్యాయుడు. ఇలాంటి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని స్థానిక శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ఆరంభంలో సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ.సోలోమోన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ .అరుణారెడ్డి , డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూలమాలతో అలంకరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 9 వ తరగతి కి చెందిన చిరంజీవి మధుమతి స్వాగత నృత్యగీత ప్రదర్శనతో, కార్యక్రమం ప్రారంభించారు. ఆరంభంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ.అరుణా రెడ్డి, డైరక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి, విజ్ఞానమనే వెలుగులు ప్రసాదించే చైతన్య శిల్పి గురువు అని, గురువు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులంతటి గొప్ప వారని కొనియాడారు.అందుకనే గురువు ఉన్నతమైన వ్యక్తి కాబట్టే ఆదియుగం నుంచి ఆధునిక కాలం వరకు ఆయనే ఋషి సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. అందుకే ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వ తేదీన జాతీయస్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాం. టీచర్స్ డే గా విదేశాల్లో కూడా అధికంగా ఈ వేడుకలు జరుపుకుంటున్నారు. మన దేశానికి వస్తే సెప్టెంబర్ 5 న ఈ ప్రత్యేక దినోత్సవం అని చెప్పుకోవడానికి కారణం, శనివారం భారత ద్వితీయ రాష్ట్రపతిగా అద్వితీయంగా తన పదవి బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ (1888-1975) జననం కావడమే ఒక ప్రత్యేకత అని ఆయనను కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ ఈ.విజయకుమార్ రెడ్డి కూడా ఉపాధ్యాయ దినోత్సవం గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల డాన్సు లు చేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, ఇందులో గెలుపొందిన వారికి పాఠశాల యాజమాన్యం వారు బహుమతి ప్రధానం కూడా చేశారు. తదుపరి పాఠశాల యాజమాన్యం వారు, ఈ సందర్భంగా పాఠశాలలో విద్యను బోధిస్తున్న ప్రతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు గౌరవ సన్మానం చేసి, చిరు జ్ఞాపికలను కూడా అందజేశారు. యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను జయప్రదం చేయండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** సెప్టెంబర్ 17న నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని, సంగారెడ్డిలో సెప్టెంబర్ 17 సభ కు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారనీ సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. శనివారం సంగారెడ్డి లో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవ చరిత్రను ప్రజలందరికీ తెలియజేయడం ఈ సభ ఉద్దేశమన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మహత్తర సాయుధ పోరాటాన్ని నేడు చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లిం సమస్యగా పాలకవర్గాలు ప్రచారం చేస్తున్నాయని, కానీ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాటం జరిగిందన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లు దీనిని ఒక వివాదం చేసి రెచ్చగొడుతున్నాయని, విలీనమా, విమోచన, విద్రోహమా అన్న చర్చ సాగుతోందన్నారు. ఇలాంటి తరుణంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాస్తవ చరిత్రను వివరించేందుకు వార్షికోత్సవ సభను నిర్వహిస్తున్నామన్నారు. పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలనీ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు రాజయ్య, బాబురావు, ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.

# ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు



- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో లావణ్య , ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** కొండాపూర్ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశలో సీపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ నాడు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిరంకుశ నిజాం రాజుకు జమీందారు జాకీర్దారులు దేశ్ ముకులు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మకమైన వీర తెలంగాణ సాయి ధరైతంగా పోరాటం అని అన్నారు . ఈ పోరాటానికి కమ్యూనిస్టులు మాత్రమే వారసులు అని అన్నారు.. ఈ పోరాటంలో పాల్గొనకుండా ఈ పోరాటానికి సంబంధం లేని మతోన్మాదు చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. ఈ పోరాటంలో వేలాది మంది అమరులైనారు. వారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడమే కమ్యూనిస్టు లక్ష్యం అన్నారు. కమ్యూనిస్టులు దున్నేవానికే భూమి కావాలని, దొరల, గాడిలను బద్దలు కొట్టి భూస్వాముల దోపిడీ పీడనకు, వెట్టి చాకిరికి-చిమర గీతం పాడుతూ రైతులను కూలీలను రైతులను కార్మికులను కష్టజీవులను ఒక తాటికి తీసుకొచ్చి ఉద్యమాలు నడిపింది ఎర్రజెండా అన్నారు ఆరుగాలం కష్టపడి పండించినటువంటి పంటను చేతికి వచ్చిన దశలో పన్నులు కట్టాలని పంటలు తీసుకొని వెళుతుంటే ప్రజలు కష్టజీవుల తరపున ఎదురు తిరిగి నిలబడి పోరాడింది ఎర్రజెండా దోపిడి రాజ్యాన్ని అహంకార దోపిడి ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ కుల, మతాలకతీతంగా అందరిని ఐక్యం చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన ఎర్ర జెండా ఈ ఎర్రజెండా పోరాటాలలో 4,500 మంది కార్మికులు ప్రజలు రక్తతర్పణం గావించారని అన్నారు. సెప్టెంబర్ 10 వీరనారి ఐలమ్మ వర్ధంతి నుండి సెప్టెంబర్ 17 వరకు గ్రామాలలో జరిగే సభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య మండల కమిటీ సభ్యులు బి.నరసింహ రెడ్డి, బాబురావు, ప్రవీణ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు శరత్ చంద్ర ఆధ్వర్యంలో అన్నదానం



**సదాశివపేట. సెప్టెంబర్ 6 (సిరి న్యూస్) :** కోడూరు శరత్ చంద్ర ఆధ్వర్యంలో భారీగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. శరత్ చంద్ర తండ్రి కీర్తి శేషులు దశరథ్ , చెల్లెలు బావ కీర్తి శేషులు శిల్పా రాఘవేంద్ర జ్ఞాపకార్థం అన్న వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు హాజరై అన్నప్రసాద వితరణ చేసినారు. కోడూరు అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపాల్ కమిషనర్ శివాజీ , మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ , చింత సాయి మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్ , సతీష్, మనోజ్ రెడ్డి, ముగిటి భరత్, తడకమల కార్తీ,క్ రాజశేఖర్, కిషోర్, మహేందర్, నాగేంద్రబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



- యువతులు కోలాటాలు, డాన్సులతో అలరించిన యువకులు
- పలువురు అన్నదానాలు
- నిమజ్జనాన్ని తిలకించేందుకు చుట్టుపక్క గ్రామాల ప్రజలు రాక



# బైబై గణేషా

**సదాశివపేట. సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** పట్టణంలో సామూహిక నిమజ్జనోత్సవం1980లో కీర్తిశేషులు బ్రహ్మశ్రీ పాండురంగారావు రామదాసు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఏర్పడి నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్లో తలపించే విధంగా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుందని, సదాశివపేట గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రామదాసు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్ లు అన్నారు. శనివారం నాడు వినాయక నిమజ్జనం సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద పురపాలక సంఘం కమిషనర్ శివాజీ , మున్సిపల్ సిబ్బంది వినాయక శకటాలకు పూజ లు నిర్వహించి ముందుకు సాగనంపారు. పట్టణంలో 78 వినాయకులను స్థానిక వినాయక సాగర్ లో నిమజ్జనం చేశారు. పలు సంఘాల. పెద్దల. స్నేహితుల జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ చేశారు. మొదటగా సోమవంశి ఆర్య సమాజం వారి వినాయకునికి ఉత్సవ కమిటీ పెద్దలు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అదే విధంగా స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం. గడి మైసమ్మ మందిరం. శ్రీ రామ కళామందిరం. శ్రీ మాణిక్ ప్రభు మందిరం. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరం. బసవేశ్వరమందిరం. హనుమాన్ మందిరం. ఈశ్వర మార్కండేయమందిరం లతోపాటు గజానన్ సేవా సదన్ బాయ్స్ యూత్. రాణా ప్రతాప్ యూత్. బజరంగ్ దళ్ బాయ్స్. శివ రుద్ర యూత్. శ్రీ రాఘవేంద్ర యూత్ తదితర దేవాలయాలు యువజన సంఘాలు వినాయకులకు పురపాలక సంఘం ఆధ్వర్యంలోపూజలు నిర్వహించి ముందుకు సాగనంపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ పెద్దలు సభ్యులు మాట్లాడుతూ. సదాశివ పేట పట్టణంలో గత 45 సంవత్సరాలుగా హైదరాబాద్ ను తలపించే విధంగా సామూహిక వినాయక నిమజ్జనం నిర్వహించడం జరుగుతుందని. పట్టణంలోని వినాయక మండపాల నిర్వాహకు లు శాంతియుత వాతావరణం లో సమయపాలన పాటించి నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటేష్. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మునిపల్లి సత్యనారాయణ. చింత గోపాల్. శివరాజ్ పాటిల్, కోవూరు సంగమేశ్వర్. ఓదెల మాణిక్ రావు. చింత సాయినాథ్. అశోక్. చెన్నాకర్. పృథ్వీరాజ్. పాండురంగారెడ్డి. రాచ న్న స్వామి. పట్నం సుభాష్. శంకర్ గౌడ్. గంట శివయ్య. రవీందర్. వెంకన్న. శాంతి కుమార్. నాగన్న. సంగమేశ్వర మందిరంభక్త బృందం పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకరరావు. ఆకులశివకుమార్ నారాయణరావు. పూర్ణచందర్. మారేపల్లి శివకుమార్. ముంగి మల్లేశం. సుధాకర్. రామ్ రెడ్డి. రా చన్న. ప్రభువు .పరమేశ్వర్. నర్సింలు. సోమ వంశీ ఆర్య సమాజ సభ్యులు విశాల్. భగవాన్. అశోక్. పవన్. అమర్. చింటూ తదితరభక్త బృందం పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక లడ్డూ వేలంపాట

- **మొదటి లడ్డు రూ. 7 లక్షలకు దక్కించుకున్న బాలగౌని సాయి చరణ్ గౌడ్**
- **రెండవ లడ్డు 3 లక్షల 40 వేలు**
- **మూడవ లడ్డు రూ. 2 లక్షల 50 వేలు**

**పటాన్ చెరు సెప్టెంబర్ 6, (సిరి న్యూస్):** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామం గణేష్ గడ్డలో స్వయంభుగా వెలసిన సిద్ధి వినాయక ఆలయంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన శనివారం వినాయకుడి మూడు లడ్డూలను వేలంపాట వేశారు. వేలం పాటలో మొదటి లడ్డును తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు సాయి చరణ్ గౌడ్ రూ.7 లక్షలకు దక్షించుకున్నారు. రెండవ లడ్డును రామచంద్రాపురం పట్టణానికి చెందిన వరుణ్ రూ.3 లక్షల 40 వేలకు దక్కించుకున్నారు. మూడవ లడ్డు రుద్రారం గ్రామానికి చెందిన పట్నం




రామారావు రూ.2 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. వేలంపాటలో వినాయకుడి లడ్డూను దక్కించుకున్న భక్తులకు ఆలయ సిబ్బంది శ్రీ సిద్ధి గణపతి స్వామి వారి దర్శనం చేయించి, వారిని సన్మానించి లడ్డూలను అందజేశారు. స్వామివారి లడ్డును దక్కించుకోవడంతో ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. వినాయకుడి కృప ఆశీస్సులతో తమ కుటుంబం సభ్యులతో పాటు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, గణేష్ దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ ఈఓ లావణ్య, ఆలయ ధర్మకర్తలు కృష్ణవేణి, బి.మంజుల రామ్ గోపాల్, నర్సింలు, నాగరాజుగౌడ్, వడ్డే నర్సింలు, జ్ఞానేశ్వర్, నారాయణ, ఆదిత్య రెడ్డి, రుక్మారెడ్డి, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహ గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు ఈశ్వర్, సోమేశ్వర్, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, అజయ్ పంతులు, జగదీష్ స్వామి, సంతోష్ జోషి, చంద్రశేఖర్, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంట్లో నాగుంపాము కలకలం



**హత్నూర , సెప్టెంబర్ 6 (సిరి న్యూస్):** హత్నూర మండలం దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కాసాలా శివారులో గల 12 వ వార్డు లో శనివారం ఓ ఇంట్లో నాగుంపాము (సర్పం) కనిపించిన వార్త స్థానిక ప్రజల్లో తీవ్ర కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సర్పాన్ని చూడటానికి పరుగుపెట్టారు. ప్రాంతం లో మెలికెత్తిన భయం కారణంగా స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతూ, స్థానిక ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు భయం దొనలకు గురయ్యారు .స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచా రం ఇవ్వగా ప్రస్తుతం అందుబాటులో లేరని స్పందించలేక పోయారు అని అన్నారు. ఓ వ్యక్తి త్వరలోనే నాగుంపాము ను పట్టుకుని సురక్షితంగా దూరం లాంటి ప్రాంతం లో విడిచి పెట్టాడు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.